రక్తదాన శిబిరానికి విశేష స్పందన

రక్తదానం చేస్తున్న సీనియర్ న్యాయవాది శ్యాంగోపాల్

కామారెడ్డి, ఆగస్టు 15 : కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న రక్త నిధి కేంద్రంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో లయన్స్ క్లబ్ కామారెడ్డి అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది శ్యాం గోపాల్ 75వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త బాలు మాట్లాడుతూ.. రక్తదానం చేయడంతో చాలా మంది ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాంసింగ్, ఆర్ ఎంవో డాక్టర్ శ్రీనివాస్, రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు జమీల్, న్యాయవాదులు దామోదర్ రెడ్డి, జయప్రకాశ్, సభ్యులు శంకర్, నాగసాయి, అరవింద్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

మాచారెడ్డి, ఆగస్టు 15 : మండలంలోని బండరామేశ్వర్‌పల్లి శివారులో ఉన్న వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై అనిల్ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా వాగు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు దాడి చేసి ఇసుకతోపాటు ట్రాక్టర్‌ను సీజ్ చేసి వాహన యజమాని బీబీపేట మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన నితీశ్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

వర్షాలు కురవాలని కప్పతల్లికి పూజలు

అక్కాపూర్ లో కప్పతల్లికి ఆట అడుతున్న గ్రామస్తులు

మాచారెడ్డి, ఆగస్టు 15 : వానకాలం ప్రారంభమై మూడునెలలు కావస్తున్నా వర్షాలు కురువకపోవడంతో గ్రామాల్లో రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో వర్షాలు సరిగ్గా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ అక్కాపూర్ గ్రామంలో గురువారం కప్పతల్లికి పూజలు చేశారు. వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురువాలని ప్రార్థించారు.

ఆర్థిక సహాయం అందజేత

భిక్కనూరు, ఆగస్టు 15 : మండలంలోని కాచాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అజీమ కొంత కాలంగా అనారోగ్యంతో బాధడుతున్నారు. విషయం తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ సభ్యులు ఆర్థిక సహాయన్ని అజీమాకు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతాధికారి బూట్లు మోసిన అటెండర్

బాన్సువాడ తహసీల్ కార్యాలయంలో ఆర్డీవో బూట్లను తీసి పక్కన పెడుతున్న అటెండర్

బాన్సువాడ, ఆగస్టు 15: బాన్సువాడ పట్టణంలోని తహసీల్ కార్యాలయ ఆవరణలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అవమానకర ఘటన చోటు చేసుకున్నది. జెండా ఆవిష్కరించేందుకు వచ్చిన ఆర్డీవో.. జెండా గద్దె స మీపంలో బూట్లు వదిలాడు. దీంతో అటెండర్ వచ్చి ఆర్డీవో బూట్లను తీసి పక్కన పెడుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న సమయంలోనే ఉన్న తాధికారి బూట్లను అటెండర్ మోయడం ఏంటని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై ఆర్డీవోను వివరణ కోరగా స్పందించలేదు.

కామారెడ్డిలో జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్

జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వరప్రసాద్..

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సింధూశర్మ

బాన్సువాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

కామారెడ్డిలోని బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి..

రెపరెపలాడిన ముప్పన్నెల జెండా

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఆగస్టు 15 : జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాలు, పట్టణాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్లు, పట్టణాల్లో మున్సిపల్ కార్యాలయాలు, కోర్టుల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. విద్యా సంస్థలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. పలుచోట్ల ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్, జిల్లా అదనపు కోర్టు ఆవరణలో జిల్లా సీనియర్ జడ్జి వరప్రసాద్, బీజేపీ జిల్లా కార్యాలయంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, జడ్పీ, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సింధూశర్మ, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ ఇందూప్రియ, బాన్సువాడ, బోర్లం మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి జెండాను ఆవిష్కరించారు.

బిక్కందలోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

బాన్సువాడలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న షేక్ జుబేర్

కామారెడ్డిలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థినులు

ఎల్లారెడ్డిలో డీఎస్పీ శ్రీనివాసులు

మాచారెడ్డిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

కామారెడ్డిలోని మున్సిపల్ కార్యాలయంలో..

ఎల్లారెడ్డి కోర్టు ఆవరణలో న్యాయమూర్తి హారిక

రాజంపేట తహసీల్దార్ అనిల్ కుమార్

బీబీపేటలో ఎస్సై ప్రభాకర్..

బిచ్కుంద పోలీస్ స్టేషన్‌లో సీఐ నరేశ్..

భిక్కనూరులో ఆకట్టుకున్న స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ

ఎల్లారెడ్డి బీఆర్ఎస్ కార్యాలయంలో..

నస్రుల్లాబాద్‌లో తహసీల్దార్ ప్రవీణ్

రాజారాం దుబ్బలో వేడుకల్లో పాల్గొన్న రాథోడ్, ఎంపీడీవో బషీరుద్దీన్

లింగంపేటలో ఎంపీడీవో నరేశ్

మర్కల్‌లో తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కాలేజీ విద్యార్థినుల మార్చ్‌ఫాస్ట్

మద్నూర్‌లో తహసీల్దార్ ముజిబ్

నాగిరెడ్డిపేటలో తహసీల్దార్ లక్ష్మణ్

పెద్దకొడప్‌గల్‌లో ప్రత్యేకాధికారి కిషన్

గాంధారి ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రత్యేకాధికారి బావయ్య

బాడీ ఫ్రీజర్ వితరణ

బాడీ ఫ్రీజర్‌ను అందజేస్తున్న రిటైర్డ్ ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి

లింగంపేట, ఆగస్టు 15: మండలంలోని శెట్పల్లిసంగారెడ్డి గ్రామానికి రిటైర్డ్ ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి గురువారం బాడీ ఫ్రీజర్‌ను అందజేశారు. లింగంపేట ఎంపీడీవోగా విధులు నిర్వహించిన ఆయన తన తండ్రి టేకుల పల్లి వెంకట్‌రెడ్డి జ్ఞాపకార్థం బాడీ ఫ్రీజర్‌ను అందజేశాడని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సత్కరించారు.

రైతులకు ఊరటనిచ్చిన వర్షం

లింగంపేటలో కురుస్తున్న వర్షం

లింగంపేట, ఆగస్టు 15: మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం సాయంత్రం కురిసిన వర్షం రైతులకు ఊరటనిచ్చింది. 15 రోజులుగా వాన కురియకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలపై నమ్మకంతో రైతులు వరి సాగుచేశారు. వేసిన పంటలు ఎండుముఖం పట్టడంతో ఆందోళన చెందుతున్నారు. ఈ తరుణంలో బోనాల్, బాణాపూర్, మెంగారం, భవానీపేట తదితర గ్రామాల్లో కురిసిన వర్షంతో ఆనందం వ్యక్తంచేస్తున్నారు. కురిసిన వర్షంతో ఎండుతున్న పంటలకు జీవం పోసినట్లు అయ్యింది.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం

విద్యార్థినికి ప్రతిభా పురస్కారం అందజేస్తున్న ఉపాధ్యాయులు

బిచ్కుంద, ఆగస్టు 15: ఎస్సెస్సీ -2024 పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ గ్రేడ్‌లు సాధించిన విద్యార్థులకు రచ్చ జగన్నాథ్ స్మృతి సమితి ఆధ్వర్యంలో గురువారం ప్రతిభా పురస్కారాలు అందజేశారు. గౌరు ప్రమీల, షేక్ అప్స, భవానీ, లావణ్యకు మెడల్, జ్ఞాపిక, ప్రశంసా పత్రాలతో పాటు రూ.వెయ్యి నగదును అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు ఆనంద్, శ్రీనివాస్‌రెడ్డి, రచ్చ జగన్నాథ్ స్మృతి సమితి ప్రతినిధి రచ్చ శివకాంత్, ఉపాధ్యాయులు మారుతీరావు, సందీప్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు అన్నిరంగాల్లో అవకాశం కల్పించాలి

జాతీయ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ

మాట్లాడుతున్న జాతీయ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ

ఎల్లారెడ్డి, ఆగస్టు 15: జనాభా ప్రతిపాదికన బీసీలకు అన్నిరంగాల్లో అవకాశం కల్పించాలని జాతీయ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అన్నారు. జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ అధ్యక్షతన ఎల్లారెడ్డిలో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పితే ప్రతి మండలంలో బీసీల రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటుచేసి, హామీలను సాధించుకుంటామన్నారు. సమావేశంలో జాతీయ బీసీ సంఘం ఉపాధ్యక్షుడు సుదర్శన్ నేత, నాయకులు భాస్కరాచారి, మంజుల, బిట్ల సురేందర్, రాజేందర్, రాజీవ్, మశ్చేందర్, లక్ష్మణ్, సతీశ్, కుర్మ సాయిబాబా, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

గాంధారిలో మినీస్టేడియం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

గాంధారి, ఆగస్టు 15: గాంధారిలో మినీ స్టేడియాన్ని (క్రీడా మైదానం) ఏర్పాటు చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని స్థానిక కాంగ్రెస్ నాయకులు గురువారం తెలిపారు. ఈ మేరకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు తమకు ఫోన్‌లో సమాచారం అందించారని గాంధారి సింగిల్‌విండో డైరెక్టర్ తాడ్వాయి సంతోష్, గాంధారి మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ వేర్వేరుగా పేర్కొన్నారు. ఈ మేరకు స్థలాన్ని పరిశీలించాలని సూచించారని ఎల్లారెడ్డి ఆర్డీవో, గాంధారి తహసీల్దార్‌కు ఎమ్మెల్యే సూచించారన్నారు. గాంధారిలో మినీ స్టేడియం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ రావడంతో మండల కేంద్రానికి చెందిన యువకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులకు సామగ్రి పంపిణీ

కుర్చీలను అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు విఠల్

ఎల్లారెడ్డి/ నాగిరెడ్డిపేట/ నిజాంసాగర్, ఆగస్టు 15: ఎల్లారెడ్డి మండలంలోని గండిమాసానిపేట గ్రామ పాఠశాల విద్యార్థులకు గురువారం నోటు బుక్కులు, పెన్నులు, చాక్లెట్లు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన సతీశ్‌గౌడ్ 15ఏండ్ల క్రితం మరణించాడు. అతడి జ్ఞాపకార్థం ఆయన తండ్రి చంద్రాగౌడ్ ప్రతి సంవత్సరం పంద్రాగస్టు సందర్భంగా విద్యార్థులు బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు తదితర వస్తువులు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు అభినందించారు.

నాగిరెడ్డిపేట మండలం పోచారం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఎంపీడీవో ప్రభాకర్ బహుమతులను అందజేశారు. ఆయన తండ్రి ఇదే పాఠశాలలో హెచ్ఎంగా 11 ఏండ్లు పని చేశారన్నారు. ఇదే ఊరిలో ఆయన పంచాయతీ కార్యదర్శిగా చాలా ఏండ్లు పని చేసి నేడు ఎంపీడీవో హోదాలో పాఠశాలకు రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం షఫీక్‌ఉన్నీసా, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఉపాధ్యాయిని వాసవి, అంగన్‌వాడీ కార్యకర్తలు సురేశ్, యేసుమణి, క్షేత్ర సహాయకురాలు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మహ్మద్‌నగర్ మండలంలోని కోమలంచ గ్రామ అంగన్‌వాడీ సెంటర్-2లో చిన్నారులకు ప్రజా సేవా సైన్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తొడగారి విఠల్ కుర్చీలను అందజేశారు.

కుళ్లిన శవం లభ్యం

నిజాంసాగర్, ఆగస్టు 15: కల్వర్టు కింద కుళ్లిన శవం లభించిన ఘటన మండలంలోని నర్సింగ్‌రావుపల్లి గ్రామ శివారులో గురువారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సింగ్‌రావుపల్లి గ్రామ శివారులోని 161 నంబర్ హైవే కల్వర్టుపై ఒక శవం ఉన్నట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించారు. మృతుడి వయస్సు 45-50ఏండ్ల మధ్య ఉంటుందని, తెలుగు రంగు షర్ట్, ధోతి ధరించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 8712686172, 8712686170నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్సై సుధాకర్ తెలిపారు.